# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE (ECHO GROUP)

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | DECEMBER 2022 | NO. 01


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- లూకా సువార్త 1 : 26-33**

26. ఆరవ నెలలో గబ్రియేలను దేవదూత గలిలయలోని నజరేతను ఊరిలో

27. దావీదు వంశస్థుడైన యోసేపను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యకయొద్దకు దేవుని చేత పంపబడెను. ఆ కన్యక పేరు మరియ

28. ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి- దయాప్రాప్తురాలా నీకు శుభము, ప్రభువు నీకు తోడైయున్నాడని చెప్పెను.

29. ఆమె ఆ మాటకు బహుగా తొందరపడి ఈ శుభవచన మేమిటో అని ఆలోచించు కొనుచుండగా

30. దూత మరియా, భయపడకుము, దేవునివలన నీవు కృపపొందితివి.

31. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు,

32. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును, ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును.

33. ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును, ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను.



# క్రిస్టమస్ యొక్క ఆశీర్వాదములు!

## BLESSINGS OF CHRISTMAS!


పాస్టర్. కె. ఆర్. రాజశేఖరన్


లోకములో అనేకులు మొదటి క్రిస్టమస్‌ను చూడలేక పోయారు. వారు దానిని పట్టించుకోలేదు. అది సంభవించినదని వారు ఎరుగరు. దాని యొక్క ప్రాముఖ్యతను ఎరుగని వారైయున్నారు. మొదటి క్రిస్టమస్‌నందు చాలా కొద్ది మంది మాత్రమే ఉన్నారు. 2,000 సంవత్సరాల తరువాత ఇప్పుడు క్రిస్టమస్ అంటే లోకమంతయు ఎరుగును. ప్రపంచమంత బిలియన్ల ప్రజలు ఆరాధన కార్యక్రమములకు వెళ్లి యేసు పుట్టుకను ఉత్సవముగా జరుపుకొంటారు. మరియ, యోసేపు, గొఱ్ఱెల కాపరులు, జ్ఞానులు అను మొదలగువారు మాత్రమే మొదటి క్రిస్టమస్‌ను ఎరిగిన వారు. మొదటి క్రిస్టమస్‌లో పాలుపంపులు పొందుకొనుటకు ఏది వారిని అదృష్టవంతులనుగా చేసినది? తాను ఎవరినైతే ఆశీర్వదించ బోవుచున్నాడో వారిని దేవుడు ఏ విధముగా ఎన్నుకొన్నాడు? దేవుడు ఎవరిని ఎన్నుకొని ఉపయోగించు కుంటాడో నేను ఒక సెకండు ఆలోచించుటకు కోరుకొనుచున్నాను.

వాస్తవమేమనగా, మరియ మరియు యోసేపు, గొఱ్ఱెలకాపరులు మరియు జ్ఞానులు చేసినవి మీరు కూడ చేసినవారైతే దేవుడు మిమ్ములను కూడ ఆశీర్వదిస్తాడు, మీరు వాటిని ఇప్పుడు చేసినట్లయితే, ఈ క్రిస్టమస్ మీకు కూడ ఆశీర్వాద క్రిస్టమస్ అవుతుంది. ఏలయనగా మీరు దానిని చూచిన ప్పుడు, యోసేవు సహకరించాడు మరియు గొఱ్ఱెలకాపరులు ఉత్సహించారు మరియ తన హృదయములో తలపోసికొనినది మరియు జ్ఞానులు ప్రతిష్ఠించారు. వీటిని ఒక్కొక్కటి ధ్యానిద్దాము.


### యోసేపు దేవుని ప్రణాళికతో సహకరించాడు

ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె పరిశుద్ధాత్మవలన గర్భవతిగా ఉండెను. ఆమె భర్తయైన యోసేపు నీతి మంతుడైయుండి ఆమె ను అవమానపరచ నొల్ల క రహస్యముగా ఆమెను విడనాడ ఉద్దేశించెను. అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండగా, ఇదిగో ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై దావీదు కుమారుడవైన యోసే పూ, నీ భార్యవైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము, ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మవలన కలిగినది, ఆమె యొక కుమారుని కనును, తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను. ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు.


...... తరువాయి భాగము 3వ పేజీలో

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...





**మీరు నేడు చూచిన ఐగుప్తీయులను ఇకమీదట మరి ఎన్నడును చూడరు ( నిర్గమకాండము 14 : 13).**

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**CHIEF EDITOR**
Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**
Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**
Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran
Dr. A. Richard Samuel, M.A., Ph.D.

**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**CORE LEADERS**
Bro. K. Puratchivendan
Bro. A. Edward Durai
Bro. A. Alvin
Bro. K. Abraham
Sis. Dhanalakshmi Chinnaiah

**E.mail ID**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**
Echo of His Call


ప్రియమైన సహోదర మరియు సహోదరిమణులారా,

మన తండ్రియైన దేవుని నుండి కృప మరియు సమాధానము కలుగునుగాక. 2022వ సంవత్సరములో మమ్ములను ఆశీర్వదించిన మన ప్రభువైన దేవుడు ఈ 2023వ సంవత్సరములో కూడ మీతో కూడ ఉండి మిమ్ములను ఆశీర్వదిస్తాడు.

దేవుని కృపచేత మీరు చక్కగా ఉన్నారని మేము నిరీక్షించుచున్నాము. మేము మిమ్ములను నిరంతరము మా ప్రార్థన మరియు విజ్ఞాపన ద్వార ఎత్తిపట్టుకొనుచున్నాము. రాబోవు దినములలో దేవుడు మీ జీవితములలో గొప్ప కార్యములను చేస్తాడు. ఆశ్చర్యకార్యమును చేయునట్లు నేడే విశ్వసించుము !



Our Residential Hindi Students

భారతదేశము మరియు ఇరుగు పొరుగు దేశాలలోని సువార్త అందని ప్రదేశములలోనికి వెళ్లి సువార్త ప్రకటించు విషయములో మేము తీరిక లేకుండ ఉన్నాము. అదే సమయములో మేము మా నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థులను కోత విస్తారముగా ఉన్న కారణముచేత చక్కగా తర్ఫీదును ఇస్తున్నాము. వారు సంతోషముగా చదువుకొనుచున్నారు మరియు సువార్త పనిని చేయుచున్నారు. బైబిల్ కళాశాల ప్రారంభ కార్యముల కొరకు మీరు ప్రార్థించి మరియు సహకరించినందుకు మేము కృతజ్ఞతలను తెలియజేయుచున్నాము. దయచేసి నిరంతరము ఈ విధముగా చేయుము.

దక్షిణ భారతదేశములో ఇటీవల మేము దర్శించిన సందర్భముగా దేవుని పరిచర్యలో మా పనివారిలో కొందరితో మా సంబంధమును బలపరచుకొనుటకు దేవుడు మాకు సహకరించాడు.



Pr. Jacob Jeya Kumar, our Gospel Tract Distributor at Villuppuram town.



Bro. Solomon Manoharan, businessman, 99 K.M. Coffee Magic & Village Pastor, Mullaivanan, our BIBLECOR Bible Correspondence Course Graduate, Cheyyoor.

వారి ప్రాంతములలో ఉచిత సువార్త కరపత్రికలు మరియు పుస్తకములను విస్తారముగా ఇచ్చుటచేత వారిని మేము ఆశీర్వదించుటకు దేవుడు మమ్మును బలపరచాడు. మా ప్రతిధ్వనించు పిలుపు సువార్త ముద్రణాయంత్రము మరియు సాహిత్య పనివారిని బట్టి మేము దేవునికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. మేము ప్రతిరోజు గొప్ప స్పందనను పొందుకొనుచున్నాము.

మేము యౌవనస్థులకొరకు అనేక ప్రదేశములలో ప్రత్యేక సదస్సులను నిర్వహించాము.



Pr. Jeba Daniel, Valliyoor town.



Pr. Stephen Karthik, Virudhunagar town.


**Our Ministries:** ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development



**Sis. Angeline Selvakumari** **Rev. Dr. Sunny Prasad** **Rev. Dr. Anand Babu**

దేవుడు మా సహోదరియైన ఏంజెలిన్ సెల్వకుమారిని, రెవరెండ్. డాక్టర్. సన్ని ప్రసాద్, రెవరెండ్. డాక్టర్ ఆనంద్ బాబు మొదలగువారిని వాడుకున్నాడు.

ప్రియమైన స్నేహితులారా, ఇక్కడ దేవుని పరిచర్య చేయుట అనేది చాలా సులువైన పని కాదు. వివరించలేని మరియు గుర్తించలేని చీకటి శక్తులు అనగా మా సహకారుల కుటుంబములలో అనారోగ్యము, సాతాను నుంచి ప్రత్యక్ష దాడులు, రాజకీయ శక్తులు, క్రైస్తవ వ్యతిరేక కార్యక్రమములు, ఆర్థిక ఒత్తిడులు మొదలగు వాటితో మేము పోరాటము చేయవలసియున్నది. నిజముగా మేము కఠిన పరిస్థితులలో పోరాడుచున్నాము. మేము మాత్రమే కాదు, నిజమైన దేవుని సేవకులందరు కూడ ఇదే విధమైన పరిస్థితిని కలిగియున్నారు. మీ ప్రార్థనలు మరియు సహకారము ద్వార మీవంటి ప్రజలు ముందుకు రాకపోయినట్లయితే, నశించిపోవుచున్న ఆత్మలను రక్షించుటకు ముందుకు వెళ్ళు విషయములో చాలా కష్టము అవుతుంది.

కాబట్టి దయచేసి క్రిందివాటికొరకు ముందుకు రమ్ము

1. ఎటువంటి డినామినేషన్ బేధము లేకుండ భారతదేశము మరియు చుట్టు ప్రక్కల ఉన్న దేశాలలో ఉన్న అన్ని సంఘములు మరియు దేవుని సేవకులందరి కొరకు మరియు మా కొరకు ప్రార్థించుటకు గాను మీ ప్రార్థన సమయమును పెంచుము.

2. మా ప్రతిధ్వనించు పిలుపునందు కాపరులుగా, సువార్తికులుగా, సంగీత విద్వాంసులుగా, ఉపాధ్యాయులుగా మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, మా నెహెమ్యా బైబిల్ కళాశాలలలో లెక్చరర్లుగా, పరిపాలన విభాగములోని ఉద్యోగస్థులుగా, పర్యవేక్షకులుగా మరియు సాంకేతిక పరిజ్ఞానము విషయములో దేవుని సేవించుము.

3. ప్రభువు మిమ్మును ప్రేరేపించిన కొలది మీ ఆర్థిక సహకారమును కూడ పెంచుము, మా పనివారి యొక్క నిత్య వస్తువుల అక్కఱలు, ముద్రణ కాగితము యొక్క ఖరీదు, ముద్రణ సిరా, పోస్టేజ్, భవన బాడుగలు, నిర్వహణ ఖర్చులు మొదలగు వాటిలో ధరలు అతి విస్తారముగా పెరిగాయి.

## ప్రాంత సభలు

కోవిడ్ - 19 తర్వాత ఆదివారపు కార్యక్రమములకు హాజరు అగువారి సంఖ్య తక్కువగా ఉన్న విషయమును అధిగమించుటకొరకు, మేము ప్రతి శుక్రవారము సాయంకాలము 6 గంటలనుండి 7.30 నిమిషాల వరకు ప్రాంత సభ్యులకు సభను ఏర్పాటు చేయుచున్నాము. మేము వారితో కలసి మా ప్రాంత నాయకుల సహాయముతో వ్యక్తిగతముగా వారికొరకు ప్రార్థన చేయుచున్నాము. మేము వారిని ఒక కుటుంబముగా భావించి వారి సమస్యలను పంచుకొనుటకు వారికి అనుమతిని ఇస్తాము మరియు వారిని ప్రోత్సహిస్తాము. ఈ ప్రయత్నము ఎంతో ఎక్కువగా సఫలతను అంది ంచినది ఏలయనగా మా సంఘ సభ్యుల సంఖ్య పెరిగినది. మన ప్రభువైన యేసుక్రీస్తు పరిశుద్ధ నామ మునకు స్తుతి కలుగును గాక.



దేవుని కృపచేత, గత సంవత్సరములలో కోవి డ్-19నకు గురియైన పేద ప్రజలకు సహాయము చేయు టకు మేము సామర్థ్యుల మైతిమి. దీనిని మేము సామాన్యమైన పద్ధతిలో కుల, మత అనే బేధములు లేకుండా చేశాము. ఇప్పుడు కూడ సాధారణ ప్రజలు కోవిడ్-19 తరువాయి పరిస్థితుల కారణముచేత ఇబ్బందులకు గురియగుచున్నారు మరియు ఇతర వ్యాధులకు కూడ గురియగుచున్నారు. పేద మరియు అణగద్రొక్కబడిన ప్రజలకు సహాయము చేయుటకు అనగా వైద్య మరియు విద్య అక్కఱలను తీర్చుటకు మేము కొంత నిధులను అక్కఱగా కలిగియున్నాము. అటువంటి అక్కఱలను తీర్చుటకు మీ వంటి కొంతమందిని లేవనెత్తుమని దేవుని ప్రార్థించుచున్నాము. ఈ సాధారణ అక్కఱయందు మీరు పాలిభాగస్థులు అగుటకొరకు, మీరు మీ చెక్కు లేక డి.డి అనువాటిని ప్రతిధ్వనించు పిలుపు అను విద్యా ట్రస్టు పేరు మీద ఈ ఉద్దేశము కొరకు పంపించుము. ( మేము పన్ను మినహాయింపు రసీదును 80 జి సెక్షన్ క్రింద భారతదేశములోని దాతలైన మీకు ఇస్తాము). ప్రతిధ్వనించు పిలుపు ఎడ్యుకేషనల్ ట్రస్టు ప్రభుత్వము ద్వార అధికారము పొందిన దాతృత్వపు సంస్థ.

మేము మీ కొరకు మరియు మీ అక్కఱలకొరకు ప్రార్థించుచున్నాము. దేవుడు మిమ్ములను అత్యధికముగా ఆశీర్వదించును నూతన బలము, శక్తి, జ్ఞానము మరియు దీర్ఘాయువును 2023వ నూతన సంవత్సరములో మీకు అనుగ్రహించును గాక.

యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక, యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించునుగాక, యెహోవా నీ మీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయునుగాక. సంఖ్యాకాండము 6 : 24-26.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము

అని ప్రభువు తన ప్రవక్త ద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము. యోసేపు నిద్రమేలుకొని ప్రభువు దూత తనకు ఆజ్ఞాపించిన ప్రకారముచేసి, తన భార్యను చేర్చుకొనెను. మత్తయి 1 : 18-24.

మనము యోసేపుతో ప్రారంభము చేద్దాము. యోసేపు అత్యంత హీనముగా చూడబడ్డాడు మరియు క్రిస్టమస్ కథలో అనేకసార్లు పట్టించుకోని వ్యక్తిగా ఉన్నవాడు. కులమునకు సహకారము చేసే రకమైన వ్యక్తి. మనము అతనిని గురించి పూర్తిగా ఎరుగునటువంటివారము. అయితే యోసేపు కేవలము సాధారణమైన వ్యక్తి, అతడు ఒక యౌవనుడు మరియు పేదవాడు. అతడు ధనము లేనటువంటివాడు. అతి చిన్న గ్రామములో ఒక చిన్న వనిని కలిగియుండినవాడు. ఈ విషయములను మాత్రమే మనము అతనిని గురించి ఎరుగుదుము, ఇదే కాకుండ ఇతడు మరియకు ప్రధానము చేయబడినవాడు. మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత పరిశుద్ధాత్మ శక్తిచేత గర్భవతియైనది.

స్నేహితులారా, ఇది మీకు సంభవించినట్లయితే మీరు నమ్ముదురా? అది అర్థరహితమైన మరియు దారుణమైన అన్యాయపు కథయని చెప్పబడినది. అయితే ఇది సత్యము. ఇప్పుడు, ఇది యోసేపు జీవితములో ఒక పరీక్షయై ఉంటున్నది. మరియు బైబిల్ సెలవిచ్చునదేమనగా యోసేపు నీతిమంతుడు మరియు తన భార్యను అవమానపరచనొల్లకూడదని అనుకున్నవాడు. అతడు కథను విశ్వసించలేదు, అయితే ఇక్కడ బైబిల్ ఏమని చెప్పుచున్నదో చూద్దాము. మొదటి అధ్యాయములో, యోసేపు మంచివాడని మనము చదువుకుంటాము మరియు మరియను అవమానపరచ నొల్లకూడదని అనుకున్నాడు. కాబట్టి రహస్యముగా ఆమెను విడనాడ ఉద్ధేశించెను. ఆమె భర్తయైన యోసేపు నీతిమంతుడైయుండి ఆమెను అవమానపరచనొల్లక రహస్యముగా ఆమెను విడనాడ ఉద్దేశించెను మత్తయి 1:19. ఆ దినములలో నిశ్చితార్థము అనేది వివాహమువంటిది. ఇది బంధకముతో కూడుకొనిన ఒప్పందము. నిశ్చితార్థమును సుళువుగా తెంచుకొన వీలుపడదు. నిశ్చితార్థమును తెగతెంపులు చేసు కొనుటకుగాను యోసేపు విడాకులు ఇవ్వవలసి యున్నది. అయితే ప్రభువు దూత అతనికి స్వప్నములో ప్రత్యక్షమయ్యాడు. యోసేపు నిద్ర మేలుకున్న తరువాత ప్రభువు దూత ఆజ్ఞాపించిన ప్రకారముగానే అతడు చేశాడు మరియు అతడు మరియను తన భార్యగా ఇంటికి తీసుకొని వెళ్లాడు. యోసేపు నిద్రమేలుకొని ప్రభువు దూత తనకు ఆజ్ఞాపించిన ప్రకారముచేసి, తన భార్యను చేర్చుకొనెను మత్తయి 1:24. అత్యంత అసాధారణమైన దానిని విశ్వసించుటకు గొప్ప విశ్వాసము అవసరమైయున్నది మరియు తాను ఎప్పటికి ఊహించని దానిని దేవుడు తన జీవితము పట్ల ఉత్తమ ప్రణాళికను కలిగియున్నాడని విశ్వసించుట చాలా ప్రాముఖ్యము.

ఇక్కడ మనము మొదటి విషయమును గమనించవలసియున్నది. మీరు దేవునిచేత ఆశీర్వదించబడాలంటే, మీ వ్యాపారముమీద, మీ వివాహములో, మీ సంబంధములలో, మీ స్నేహములలో, మీ ఆర్థిక పరిస్థితులలో దేవుని ఆశీర్వాదము కావాలంటే యోసేపు చేసినట్లే మీరు కూడ చేయాలి మరియు మీ జీవితము పట్ల దేవుడు కలిగియున్న ప్రణాళికతో సహకరించవలసియున్నది. ఇది పూర్తిగా యోసేపు జీవితములో మలువు తిరిగిన ఒక సంఘటన.. యోసేపు మరియతో తన జీవితమంతటిని ప్రణాళికతో ఉంచుకొన్నాడు. అయితే దేవుని ప్రణాళిక పెద్దది మరియు ఉత్తమమైనది. మీ జీవితములో దేవుని ప్రణాళికతో మీరు సహకరించవలసియున్నది అనగా అది మీకు అర్థము కాకపోయినప్పటికి మీరు ఆయన ప్రణాళికతో సహకరించవలసియున్నది. అది తరువాత అర్థమవుతుంది.

ప్రియమైన స్నేహితులారా, దేవుడు ఒక గొప్ప ప్రణాళికను కలిగియున్నాడు. బైబిల్ సెలవిచ్చునదేమనగా, నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు, ఇదే యెహోవా వాక్కు యిర్మీయా 29:11. నేనేమి చేయుచున్నానో నేనెరుగుదును అని దేవుడు చెప్పుచున్నాడు. నేనేమి చేయుచున్నానో నేనెరుగుదును, నేను దానిని ఉద్దేశించితిని. నీకు గాయము చేయుటకు కాదుగాని నీకు మేలులు చేయుటకే మంచి ప్రణాళికలు చేయబడ్డాయి. దేవుడు మంచి దేవుడు. మీరు నిరీక్షించు భవిషత్తు నా ప్రణాళికలు మీకు ఇస్తాయని దేవుడు చెప్పుచున్నాడు. మీరు దేవునియందు విశ్వాసముంచుచున్నారా లేక మీరు మీయందు విశ్వాసముంచుచున్నారా? మీరు దేవుని ప్రణాళియందు విశ్వాసముంచుదురా? లేక మీ ప్రణాళికయందు విశ్వాసముంచుచున్నారా? మీ జీవితములో దేవుని ఆశీర్వాదము కావాలంటే, ఆయన మీ జీవితము పట్ల కలిగియున్న దేవుని ప్రణాళికతో సహకరించవలసియున్నది. ఈ కారణములచేతనే యోసేపు మొదటి క్రిస్టమస్‌లో చోటు సంపాదించుకున్నాడు. కాబట్టి, యోసేపువలె, మన జీవితము పట్ల దేవుడు కలిగియున్న ప్రణాళికతో మనము సహకరించవలసియున్నది.

## 2. గొఱ్ఱెలకాపరులు ఉత్సవమును జరుపుకున్నారు!

అయితే ఆ దూత భయపడకుడి, ఇదిగో ప్రజలందరికి కలుగబోవు మహాసంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను, దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు (లూకా 2 : 10-11).

సాంఘిక నిచ్చెనలో గొఱ్ఱెలకాపరులు అట్టడుగున ఉన్నవారు. రోమా సామ్రాజ్యములో మరియు



నూతన నిబంధన కాలములో వారు తృణీకరించబడినవారు. వారు గొఱ్ఱెలవలె దుర్వాసనను కలిగియున్నవారు, జడలు కలిగినవారు, మరియు ఎండిపోయినటువంటివారు. పుట్టినరోజు కార్యక్రమమునకు పిలువబడునంత వ్యక్తులు కాదు. ఏలయనగా వారు ప్రదేశమును వాసనతో నింపివేయుదురు. వారు సమాజములో గౌరవించబడని వ్యక్తులు. అయినప్పటికి దేవుడు ఉన్నత స్థానమునుండి క్రింది స్థానమునకు వెళ్లాడు మరియు యేసుక్రీస్తు పుట్టినరోజునకు వారిని ఆహ్వానించాడు. ప్రతిరాత్రి వారి గొఱ్ఱెలను కాయుటకొరకు మరియు తోడేళ్లనుండి మరియు ఇతర ప్రమాధములనుండి వాటిని కాపాడుట కొరకు పచ్చని గడ్డిమీద వారు నిద్రించువారు. బైబిల్ సెలవిచ్చునదేమనగా, ప్రభువు దూత మధ్యరాత్రి వారిని దర్శించినప్పుడు అకస్మాత్తుగా ఆకాశములోని నక్షత్రములు ప్రకాశించాయి. దూతలు గొఱ్ఱెలకాపరులతో ఈ విధముగా చెప్పారు.

...... తరువాయి భాగము 6వ పేజిలో


నెహెమ్యా బైబిల్ రెషిడెన్షియల్ / సాయంకాల కళాశాల,

వెలచెర్రి / చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.

మీడియమ్: హింది /తమిళ్

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము
సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
✶ ONLINE CLASSES ARE AVAILABLE ✶

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## డిశంబర్ 19 2022 నుండి జనవరి 18 2023 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

డిశంబర్ 19 : మా సువార్త ముద్రణ యంత్రము మరియు శక్తివంతమైన పనివారితో దాని యొక్క నిరంతర కార్యక్రమములను బట్టి దేవుని స్తుతించుడి.

డిశంబర్ 20 : మా సీనియర్ పాస్టర్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త విధములైన కీడులనుండి దేవుడు కాపాడినందుకు ఆయనను స్తుతించుడి.

డిశంబర్ 21 : మా ఉపసంపాదకులందరు మరియు వారి కుటుంబ సభ్యులను బట్టి దేవుని స్తుతించుడి.

డిశంబర్ 22 : సువార్తతో సువార్త అందని ప్రదేశాలకు వెళ్లి సువార్త ప్రకటించుటకు దేవుడు సహాయము చేసినందుకు ఆయనను స్తుతించుడి.

డిశంబర్ 23 : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు అను మొదలగునవి అక్కఱ కలిగిన ప్రజలకు సేవచేయుచున్నవి.

డిశంబర్ 24 : మా ఉపసంపాదకులు మరియు కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి.

డిశంబర్ 25 : మనలందరిని రక్షించుటకు లోకరక్షకుడైన యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చినందుకు దేవుని స్తుతించుడి.

డిశంబర్ 26 : కరోనా వైరస్ వ్యాధి తగ్గుముఖము పట్టుచున్నందుకు దేవుని స్తుతించుడి.

డిశంబర్ 27 : మా పనివారి కుటుంబములపైన ఆయన ఆశీర్వాదములు కుమ్మరించబడినందున దేవుని స్తుతించుడి.

డిశంబర్ 28 : మిషన్ పనివారియొక్క గొప్ప సమర్పణను బట్టి దేవుని స్తుతించుడి.

డిశంబర్ 29 : ఈ సంవత్సరమంతయు క్రైస్తవ సంస్థల కార్యక్రమములన్నియు చక్కగా జరిగినందును బట్టి దేవుని స్తుతించుడి.

డిశంబర్ 30 : ఈ సంవత్సరమంతయు దైవిక కాపుదల ద్వార ఆయన సేవకులు ఆయన ఆశీర్వాదములను పొందినందును బట్టి దేవుని స్తుతించుడి.

డిశంబర్ 31 : ఈ 2022వ సంవత్సరములోని అక్కఱలన్నిటిని ఆశ్చర్యకరముగా తీర్చినందుకు దేవుని స్తుతించుడి.

జనవరి 01 : చదువరులందరు మరియు ప్రపంచములోని ప్రజలందరు ఈ 2022వ సంవత్సరమంతయు సమాధానము కలిగియున్నందుకు మరియు 2023వ సంవత్సరములోనికి ప్రవేశించబోవుచున్నందుకు దేవుని స్తుతించుడి.

జనవరి 02 : దేవుడు మా ప్రధాన మరియు శాఖ సంఘములను అధిక సంఖ్యలో విశ్వాసులను నింపినందుకు దేవుని స్తుతించుడి.

జనవరి 03 : 2023వ సంవత్సరమునకుగాను దేవుడు సంఘములన్నిటిని మరియు విశ్వాసులను ఆశీర్వాదములతో నింపినందుకు ఆయనను ఆశీర్వదించుడి.

### ప్రార్థించుటకొరకు విషయాలు

జనవరి 04 : ప్రతిధ్వనించు పిలుపు మీడియా పరిచర్య కొరకు వీడియో కెమెరా కావలసియున్నది కావున ప్రార్థించుము.

జనవరి 05 : ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాల ఉద్యోగస్థులందరు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు విద్యార్థులందరి కొరకు ప్రార్థించుము.

జనవరి 06 : లోకములో ఉన్నటువంటి అన్ని క్రైస్తవ విద్యా సంస్థలు మంచి పేరును కాపాడుకొనునట్లు ప్రార్థించుము.

జనవరి 07 : అన్ని కుటుంబములలో సమాధానము నిలిచియుండునట్లు ప్రార్థించుము

జనవరి 08 : లోకములోని ప్రజలు నూతన వ్యాధులనుండి కాపుదల పొంది చక్కని ఆరోగ్యము కలిగియుండునట్లు ప్రార్థించుము.

జనవరి 09 : ప్రపంచమంతట ఉన్న వ్యక్తుల ఆదాయము పెరుగునట్లు ప్రార్థించుము.

జనవరి 10 : సంఘములోని చీకటి శక్తులకు వ్యతిరేకముగా దేవుని కాపుదల ఉండునట్లు ప్రార్థించుము.

జనవరి 11 : ప్రజల క్షేమము కొరకు పనిచేయుటకు దైవ జ్ఞానముతో నింపబడునట్లు ప్రపంచ నాయకుల కొరకు ప్రార్థించుము.

జనవరి 12 : అన్ని సంఘములు మరియు క్రైస్తవ సంస్థలు చట్టపరముగా ప్రభుత్వముతో రిజిస్టర్ చేసుకొనులాగున ప్రార్థించుము.

జనవరి 13 : యౌవనుల మధ్యలో హింస మరియు నరహత్య యొక్క చెడు ఆత్మలు తొలగించబడునట్లు మరియు పరిశుద్ధాత్మతో నింపబడునట్లు ప్రార్థించుము.

జనవరి 14 : దేశముల మధ్య సమాధానము మరియు ఆర్థిక సంబంధమైన అభివృద్ధి కొరకు ప్రార్థించుము.

జనవరి 15 : మా ప్రతిధ్వనించు పిలుపు పలురకముల పరిచర్యల ఆశీర్వాదము కొరకై ప్రార్థించుము.

జనవరి 16 : క్రైస్తవులు దేవుని వాక్యమును అనుసరిస్తు క్రీస్తు వంటి గుణమును కలిగియుండాలని ప్రార్థించుము.

జనవరి 17 : రాబోయే 2023వ సంవత్సరములో పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబముపై దేవుని బలమైన హస్తము ఉండాలని ప్రార్థించుము.

జనవరి 18 : మా ప్రార్థన భాగస్వాములు, చందా బాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబ సభ్యులను బట్టి దేవుని స్తుతించుడి.

4వ పేజి తరువాయి భాగము..

భయపడకుడి, మహా సంతోషకరమైన సువర్త మానము నేను మీకు తెలియజేయుచున్నాను. దూత ప్రత్యక్షమయ్యే ప్రతిసారి భయపడకుడి అనే మాటతో ప్రారంభము చేయాలి ఏలయనగా దూతను చూచిన ప్రజలు భయపడ్డారు. మహా సంతోషకరమైన సువర్తమానము ప్రజలందరికి. క్రిస్టమస్ అనునది కేవలము క్రైస్తవులకే కాదు. ఇది ప్రజలందరికి.

యేసు కొందరికోసమే వచ్చి చనిపోలేదు, అయితే ప్రతి ఒక్కరి కొరకు వచ్చారు. ఇది ప్రజలందరికి శుభవార్త. మరియు దూత- నేడు దావీదు పట్టణమందు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు. ఇది మీ క్షేమము కొరకు ఆయన ప్రభువైన క్రీస్తైయున్నాడు. గొఱ్ఱెలకాపరులు బెత్లేహేమునకు పరుగెత్తారు. త్వరగా వెళ్లి, మరియను యోసేపును తొట్టిలో పండుకొనియున్న శిశువును చూచిరి. వారు చూచి, యీ శిశువునుగూర్చి తమతో చెప్పబడిన మాటలు ప్రచురము చేసిరి. గొఱ్ఱెల కాపరులు తమతో చెప్పిన సంగతులను గూర్చి విన్న వారందరు మిక్కిలి ఆశ్చర్యపడిరి లూకా 2 : 16-18.

గొఱ్ఱెలకాపరులు బెత్లేహేమునకు పరుగెత్తారు మరియు వారు మరియ, యోసేపు మరియు శిశువైన యేసును అనగా తొట్టిలో పండుకొనియున్న శిశువును చూచారు. వారు ఆయనను చూచిన తరువాత, వారు తిరిగివెళ్లుచు దేవుని మహిమపరచుచు స్తోత్రము చేయుచు తమ పొలములకు వెళ్లిరి. వారు ఒక విందును కలిగియుండిరి. దేవదూత చెప్పిన ప్రకారము వారు విన్నవాటిని కన్నవాటినన్నిటిని గూర్చి దేవుని మహిమపరచుచు స్తోత్రము చేయుచుండిరి. వారు ఉత్సవమును చేసుకొనిరి. యోసేపు దేవుని ప్రణాళికతో సహకరించాలి మరియు గొఱ్ఱెల కాపరులు ఉత్సవమును జరుపు కోవాలి. వారు ఒక విందును కలిగియుండిరి. క్రిస్టమస్ ఒక పండుగ, ఇది ఒక సమాధి కార్యక్రమము కాదు. అందుకోసమే మనము మేర్రి క్రిస్టమస్ అని చెబుతాము.

క్రీస్తు పుట్టుక అనేది ప్రజలందరికి మహా సంతోషకరమైన సువర్తమానము. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు ఈయన ప్రభువైన క్రీస్తు. ఇది ఉత్తమమైన సువార్త. మీ పాపములు క్షమించ బడుటను గూర్చిన సువార్త. మీరు మీ జీవితము కొరకు ఒక ఉద్దేశమును కలిగియుండగలరు. క్రిస్టమస్ కారణమున మీరు పరలోకములో స్థలమును కలిగియుండగలరు. ఇది సంతోషకరమైన సమాచారము. ఇక్కడ మనము రెండవ విషయమును గమనించవలసియున్నది. మీరు ఆశీర్వదించ బడాలంటే, మీరు గొఱ్ఱెలకాపరులవలె ఉత్సవమును జరుపుకోవాలి ఏలయనగా దేవుడు మనతో ఉన్నాడు. క్రిస్టమస్ కాలమున ప్రజలు ప్రతిదానిని ఉత్సవముగా జరుపుకొనుటను చూడటము ఒక భయంకరమైన సంఘటన. అన్ని విధములైన క్రిస్టమస్ విందులను కలిగియుందురు అయితే ఆ పార్టీలలో యేసు ఉండడు. క్రిస్టమస్ ఉత్సవము యొక్క ముఖ్య ఉద్దేశము ఏమనగా దేవుడు మనతో కూడ ఉన్నాడు. ఆయన భూలోకమునకు వచ్చాడు కావున మనము ఒంటరిగా ఈ విశ్వములో లేము. ఆయన మన జీవితముల పట్ల ఒక ఉద్దేశమును కలిగియున్నాడు. ఆయన మనలను ప్రేమించుచున్నాడు మరియు క్షమించుచున్నాడు మరియు మన జీవితముల పట్ల ఒక ప్రణాళికను కలిగియున్నాడు.

గొఱ్ఱెలకాపరులు ఉత్సవమును జరుపుకోవడము మాత్రమే కాదు కన్నవాటిని మరియు విన్నవాటిని ఇతరులతో పంచుకొన్నారు. వారి చుట్టు ఉన్నవారితో వారు ఆ సమాచారమును పంచుకొన్నట్లు మనకు చెప్పబడినది. మీరు ఒకరికి సువార్తను చెప్పక ఎంతకాలమైనది? ప్రపంచములోనే ఉత్తమమైన సువార్తను మీరు ఎవరికైనా చెప్పారా? పాపము క్షమించబడినది అనేది మనము కలిగియున్న ఒక సువార్త, మన జీవితమునకు ఒక ఉద్దేశము మరియు పరలోకములో ఒక స్థలము. ఇది యేసుయందు విశ్వాసముంచి అంగీకరించినవారికి అందుబాటులో ఉన్నది. స్నేహితులారా, మీరు సువార్తను ఇతరులతో పంచుకొన్నారా? గొఱ్ఱెల కాపరులు తాము ఎదుర్కొన్న ప్రతివారికి కన్నవాటిని, విన్నవాటిని గూర్చియు చెప్పారని వాక్యము మనకు సెలవిచ్చుచున్నది. కాబట్టి వారు ఉత్సవమును జరుపుకున్నారు మరియు యోసేపు దేవుని ప్రణాళికతో సహకరించాడు. గొఱ్ఱెలకాపరులవలె, దేవుడు ఇక్కడ మనతో ఉన్నాడని ఉత్సవమును జరుపుకొని ఇతరులతో రక్షణను గూర్చిన సమాచారమును పంచుకొనుము.

## 3. మరియ తన హృదయములో తలపోసికొనినది!

వారు చూచి, యీ శిశువునుగూర్చి తమతో చెప్పబడిన మాటలు ప్రచురము చేసిరి. గొఱ్ఱెల కాపరులు తమతో చెప్పిన సంగతులను గూర్చి విన్న వారందరు మిక్కిలి ఆశ్చర్యపడిరి. అయితే మరియ ఆ మాటలన్నియు తన హృదయములో తలపోసికొనుచు భద్రము చేసికొనెను. లూకా 2 : 17-19.

మరియ 13 సంవత్సరముల యౌవనురాలు అయితే యోసేపుతో వివాహము పూర్తి కాకమునుపే గర్భవతియైనట్లుగా కనుగొనబడినది. ఆమె యోసేపునకు కేవలము ప్రధానము చేయబడినది. ఆమె దేవుని కుమారుడిని మోస్తు ఉండెను. ఎవరు దానిని విశ్వసించలేదు. అయితే మరియ భయపడలేదు. ఆమెకు దేవుడు వాగ్దానములు చేసినందున ఆమె భయపడలేదు. యోసేపు దేవుని ప్రణాళికతో సహకరించి, గొఱ్ఱెలకాపరులు ఉత్సవమును జరుపు కొన్నప్పుడు మరియ తన హృదయములో వినినవాటిని



తలపోసికొనినది. ఆమె దేవుని మాటను ఆలోచన చేస్తు ఉండినది. గొఱ్ఱెల కాపరులు ఏమి సంభవించినదో మరియు ఈ శిశువును గూర్చి దేవదూత వారితో ఏమని చెప్పినదో ఆ విషయములన్నిటిని వారు ఇతరులతో పంచుకున్నారు. గొఱ్ఱెలకాపరులు తమతో చెప్పిన సంగతులనుగూర్చి విన్న వారందరు మిక్కిలి ఆశ్చర్యపడిరి అయితే మరియ ఆ మాటలన్నియు తన హృదయములో తలపోసికొనుచు భద్రము చేసికొనెను. దేవుడు కన్యకలందరిలో మరియను ఆశీర్వదించుటకు ఎన్నుకున్నాడు ఆమె దేవుని మాటలకు లోబడినది కావుననే యేసునకు తల్లిగా ఉండునట్లు ఆయన ఆమెను ఎన్నుకున్నాడు. దేవుడు ఆమెతో మాట్లాడినప్పుడు, ఆమె వినినది. ఆమె కేవలము వినడము మాత్రమే కాదు వాటిని జ్ఞాపకము ఉంచుకొనినది, ఆలోచించినది మరియు ధ్యానించినది. ఆమె నిరంతరము వాటిని తలపోసికొనుచు ఉండెను. మిగిలినవారు దేవదూత చెప్పినది విని ఆశ్చర్యపోయారు అయితే మరియ తలపోసికొనినది. స్నేహితులారా ఇది గొప్ప వ్యత్యాసమైయున్నది. మీరు దేవుని వాక్యమునకు ప్రాధాన్యతను ఇచ్చే వ్యక్తియైనట్లయితే, మీరు విశ్వసించని మార్గములో దేవుడు మిమ్ములను ఆశీర్వదిస్తాడు. మీరు లోకమునకు సంబంధించినవారైతే, ఆశీర్వాదమునకు ఎంతమాత్రము చోటులేదు. ఏలయనగా మీరు దేవుని వాక్యమును గూర్చి ఆలోచించడము లేదు, మీరు లోకమును గూర్చి మరియు లోక విషయములను గూర్చి ఆలోచిస్తున్నారు.

మీరు మరియవలె ఆశీర్వదించబడాలంటే, మీరు ఖచ్చితముగా దేవుని మాటలను ధ్యానించాలి. తాను వినిన విషయములను అనగా దేవుని మాటలను ఆమె తన హృదయములో తలపోసికొనుచు ఉండెను. దేవుని మాటమీద నిరంతరము ధ్యానించుము. ఇప్పుడు, ఈ వాగ్దానము కేవలము స్త్రీలకు మాత్రమే కాదు. దేవుని వాక్యమును ఎవరైతే ప్రేమించి నేర్చుకుంటారో వారందరికి ఈ వాగ్దానము చెందుతుంది. అయితే స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణ నియమములో తేరి చూచి నిలుకడగా ఉండువాడెవడో వాడు విని మరచువాడు కాక, క్రియను చేయువాడైయుండి తన క్రియలో ధన్యుడగను. యాకోబు 1 : 25.

మిమ్ములను స్వతంత్రులనుగా చేసే దేవుని యొక్క పరిపూర్ణ మాటను మీరు జాగ్రత్తగా చదువుకొన్నట్లయితే, సత్యమైన దేవుని మాట మిమ్ములను స్వతంత్రులనుగా చేస్తుంది. దేవుని మాట ప్రకారము మీరు నడుచుకొన్నట్లయితే మీరు ఆశీర్వదించబడుదురు. మీ ఇంటిలో బైబిల్ ఉన్నంతమాత్రమున మీరు ఆశీర్వదించ బడరు, లేక పనిచేసే స్థలములో బల్లమీద బైబిల్ ఉన్నంతమాత్రమున ఆశీర్వదించబడరు, అయితే మీరు కేవలము దానిని చదువుట, అధ్యయనము చేయుట, కంఠస్థము చేయుట, ఆలోచించుట మరియు తలపోసికొనుట మరియు దాని ప్రకారము నడుచుకొన్నప్పుడే మీరు ఆశీర్వదించబడుదురు. మీరు దీనిని ఖచ్చితముగా పాటించిన ట్లయితే మీరు ఆశీర్వదించ బడుదురు.

ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్థిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు. యెహోషువ 1 : 8. కావున ఇది జ్ఞాపకముంచుకోవాలి, అధ్యయనము చేయాలి మరియు ధ్యానించాలి మరియు దేవుని మాటకు లోబడాలని చెబుచున్నది. అప్పుడు మీరు అభివృద్ధి చెందుదురు మరియు సఫలత చెందుదురు. అది దేవుని వాగ్దానము. అబద్ధమాడుటకు ఆయన నరమాత్రుడు కాడు. మీరు దేవుని వాక్యమును ఎక్కువగా అనుసరిస్తే, దేవుడు అధిక సఫలతను మీ జీవితములో అనుగ్రహిస్తాడు. మీకు కావాలంటే లేఖనములో అభివృద్ధి మరియు సఫలతకు సంబంధించి దేవుని వాగ్దానము అదొక్కటే అని ఆయన చెబుచున్నాడు. ఇది తలపోసినకొనుటతో, ధ్యానించుటతో మరియు పాటించటముతో ముడిపడియున్నది

## 4. జ్ఞానులు ప్రతిష్ఠించారు!

తల్లియైన మరియను ఆ శిశువును చూచి, సాగిలపడి, ఆయనను పూజించి, తమ పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణిని బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి. మత్తయి 2 : 11.

జ్ఞానులు రాజులకు సంబంధించిన సలహాదారులు మరియు నక్షత్ర శాస్త్రమును ఎరిగినవారు. వీరు ఇరాక్ లేక ఇరాన్ నుండి వచ్చినవారు. ఇవి బబులోను లేక పారశీక సామ్రాజ్యమునకు సంబంధించినవి. దానియేలు జ్ఞానిగా ఉండుటకు శిక్షణను పొందుకున్నాడు. తూర్పు దేశమునకు సంబంధించిన జ్ఞానులు భూమిమీద ఉన్న విధ్యావంతులలో ఉన్నత విద్యావంతులు. వారు శాస్త్రవేత్తలు మరియు పండితులు. నక్షత్ర శాస్త్రములో వారు నిపుణులు అంత మాత్రమే కాదు ఆరోగ్యము, భాష మరియు సాహిత్యములో నిపుణులై యున్నారు. ఆ సమయములో భూమిమీద అత్యంత విద్యావంతులైన జ్ఞానవంతులుగా వారు జీవించారు. ఈ ప్రజలు పూర్తిగా గొఱ్ఱెలకాపరులకు వ్యతిరేకమైన లక్షణములు కలిగినవారు. ఈ జ్ఞానులు తూర్పు నుండి బెత్లేహేమునకు ప్రయాణము చేశారు.

ఇరాక్, ఇరాన్, పర్షియా లేక బబులోను నుండి ప్రస్తుతము బెత్లేహేమునకు ప్రయాణము చేయుటకు ఎంతో డబ్బు అవసరమైయున్నది. అయితే వారు ధనికులు మరియు ప్రయాణము కొరకు చాలా సమయము పడుతుంది. అయితే వారు దీనిని సాధించారు ఏలయనగా వారు పట్టుదల కలిగినవారు. వారు ఆకాశములో నక్షత్రమును చూశారు. మరియు వారు లేఖనములు చదువుకొన్నారు మరియు వారు చేతివ్రాతలను చదువుకున్నారు. అంతమాత్రమే కాకుండ సాంప్రదాయములను కూడ చదువుకున్నారు. లోకరక్షకుడు బెత్లేహేములో పుడతాడని ఇది ఒక సూచన. గొప్ప సమయము మరియు డబ్బును ఖర్చుపెట్టి, వారు బెత్లేహేమునకు ప్రయాణము చేశారు. వారు సత్యమును వెదకుచున్నారు, దేవుడిని వెదకుచున్నారు ఈ విధముగా చేయుట అనేది చేయవలసిన జ్ఞానముతో కూడిన పని.

ప్రియమైన స్నేహితులారా, మీరు సత్యమును వెదకుచున్నారా? అయినట్లయితే మీరు యేసును ఆహ్వానించండి. ఆయన మిమ్ములను అంగీకరించుటకు సిద్ధముగా ఉన్నాడు. యేసువద్దకు రావడానికి ప్రత్యేకముగా మీరు ఏమి చేయవలసిన అవసరము లేదు, మీరు ఉన్న స్థితిలోనే యేసు యొద్దకు రమ్ము. జ్ఞానులు ఇప్పటికిని యేసును వెదకుదురు. జ్ఞానులు ఎల్లప్పుడు యేసును వెదకుదురు. మూర్ఖులే యేసును వెదకరు.


## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **“ECHO OF HIS CALL EDUCATIONAL TRUST”** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు. ఆదాయపన్ను మినహాయింపుకొరకు మీ ఆధార్ సంఖ్యను మరియు ప్యాన్‌సంఖ్యను మాకు పంపుము.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## దేవుడు బలహీనుల ప్రార్థనకు జవాబును ఇస్తాడు!

దేవుని కృపచేత 1969వ సంవత్సరము 8వ నెల 10వ తేదినుండి నేను నా సువార్త పరిచర్యను పరిచర్య శిక్షణతో, సువార్త కరపత్రములు పంచుటతో ప్రారంభము చేశాను మరియు ప్రార్థనా కూటములను నడిపించుట మరియు సంఘములలో దేవుని మాటను బోధించుట అను వాటిని కూడ చేయుచుంటిని. ఎవరు అంతగా నన్ను దేవుని సేవకుడిగా గుర్తించలేదు, ఏలయనగా నేను యౌవనుడిగా మరియు పరిచర్యలో క్రొత్తవ్యక్తిగా ఉంటిని. అంతేకాకుండ పరిచర్యలో కొనసాగుటకు ఆర్థిక పరిస్థితి గొప్ప ఆటంకముగా ఉండేది. తత్ఫలితముగా నేను అనేక కిలోమీటర్లు ప్రతిరోజు నడిచి నా పరిచర్యను కొనసాగించ వలసియుండేది. కాబట్టి ఎక్కువ సేపు నడుచుట మరియు ఆకలి అనునవి నా పరిచర్యలో ఒక భాగముగా ఉండేవి. పరిచర్య చేయుటకు నాకు ఎక్కువ ఆర్థిక అవసరత ఉండేది మరియు పరిచర్యకు కావలసిన సాధనములు నాకు కావలసియుండెను.



నా పరిచర్య ప్రారంభ దినములనుండి ఎటువంటి విధమైన సహాయము కొరకైన నా స్నేహితులను మరియు బంధువులను అడుగకూడదు అనే ధృఢ సంకల్పమును నేను కలిగియుంటిని. ఏలయనగా దేవుడు నన్ను పిలిచాడు కాబట్టి ఆయనే నా పరిచర్యకు కావలసిన వాటినన్నిటిని నాకు సమకూర్చవలసిన వాడైయున్నాడు. ఈ రోజువరకు నేను ఈ సూత్రమునకు కట్టుబడియుండునట్లు దేవుడు నాకు సహాయము చేశాడు. ఈ సూత్రమును పాటించుటకు నేను వర్ణించలేనటువంటి కష్టములను మరియు సవాళ్లను ఎదుర్కొవలసియుండేది.

నేను మానసికముగా మరియు శారీరకముగా ఒకానొక సమయములో దేనిని నిర్వహించలేని పరిస్థితిలో ఉంటిని. నా బంధువైన శ్రీ. స్వర్ణరాజ్ రవాణా విభాగముములో నేను ఉద్యోగమును సంపాదించుకొనే విధముగా నా కొరకు ప్రయత్నము చేశాడు. దేవుని సేవకుడు మరియు నా స్నేహితుడైన కాలేబు అనగా మత్తికోడ్‌లోని పాలపల్లమ్ వద్ద ఉన్న నా స్నేహితుడు నాకు ఒక ప్రైవేటు ఉద్యోగము కొరకు ప్రయత్నించాడు. వారిద్దరి ప్రయత్నములు విఫల మయ్యాయి.



అటువంటి పరిస్థితులలో, నేను 17.05.1971వ సంవత్సరమున ఉపవాసము ఉన్న సమయాన ప్రభుత్వ ఉద్యోగము కొరకు ఆసక్తితో ప్రార్థన చేయుటకు ప్రభువు ఆత్మ నన్ను బలముగా నడిపించాడు. ప్రార్థన ఫలితముగా, నేను ఒక నెలలోపలనే నేను ఒక శాశ్వతమైన ప్రభుత్వ ఉద్యోగమును ఇస్తానని దానితో నీవు జీవించగలవు అనే నిశ్చయతతో కూడిన మాటలను నేను పొందుకున్నాను. లేఖనములు చెప్పునదేమనగా- ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనవేది అడిగినను ఆయన మన మనవి ఆలకించునునదియే. మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మన మెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము. 1 యోహాను 5:13,14. నేను ఆ మాటలను విశ్వసించుటచేత నేను నూతన ఉద్యోగమును సంపాదించు కొన్నాను, నేను ఆ ఉద్యోగములో ప్రవేశించుటకు అన్ని విధములుగా సిద్ధపడ్డాను. నా చర్యలను చూచిన అనేకులు నా మానసిక పరిస్థితిని గురించి సందేహించారు. అయితే నేను వారిని గురించి చింతించకుండ, దేవునియందు పూర్తిగా విశ్వసించాను.



దినములు గడచిన తరువాత, ప్రతిరోజు పోస్టుమ్యాన్ కొరకు ఆసక్తితో ఎదురుచూచు చుంటిని. ఒక నెల పూర్తిగా గడచిపోయిన తరువాత, 18. 06. 1971వ సంవత్సరమున విశ్వాసముతో నేను పోస్టాఫీసునకు వెళ్లాను. శ్రీ. నెల్లైప్పన్ నన్ను చూచిన వెంటనే నీకు ఏ ఉత్తరము రాలేదని సైగ చేశాడు. అయినప్పటికి దేవుని వాగ్దానములను ఆనుకొని, నేను అక్కడే కూర్చొని ప్రార్థించుచుంటిని. నేను ఆశ్చర్యమునకు గురి అయ్యేవిధముగా కొన్ని నిమిషములలోనే, అదే పోస్టుమ్యాన్ - శ్యామ్ మీరు ఒక రిజిస్టర్డ్ ఉత్తరమును పొందుకున్నారు, సంతకము చేసి దానిని తీసుకొనమని చెప్పాడు. ఆ ఉత్తరమును తెరచిన వెంటనే, కార్మిక విభాగములో ప్రవేశించుట చెన్నైలోని టియన్‌పియస్‌సి కార్యాలయమునుండి ప్రవేశించు ఉత్తరము అని నేను కనుగొన్నాను. కొన్ని సంవత్సరముల క్రితము నేను పరీక్ష వ్రాసిన ఫలితముగా నేను ఈ ఉద్యోగమును సంపాదించు కున్నాను. నా ఆసక్తితో కూడిన ప్రార్థన చేతనే ఆ ఉద్యోగము నాకు త్వరగా వచ్చినది మరియు ఒక ఆశ్చర్యకార్యము జరిగినది. అవును, ప్రార్థన అనునది ఆత్మ సంబంధమై ఆశ్చర్యకరమైన ఆయుధవ ు.



My co-workers when I left my Government job - 1994

నేను చెన్నైకి సంతోషముగా వచ్చి ఉద్యోగములో ప్రవేశించాను. నా జీతములో ఎక్కువ భాగమును నేను పరిచర్యకొరకు ఉపయోగించ ుచుంటిని. తరువాత, 1994వ సంవత్సరములో సంపూర్ణ పరిచర్య కుగాను ప్రభుత్వ ఉద్యోగమును విడిచి పెట్టుమని ప్రభువు నాకు ఆజ్ఞాపించాడు.





*Farewell by Mr. A. Shenbagam B.E., Chief Inspector of Factories with my co-workers at the time of leaving my Government job in 1994*

నేను ఆయన పిలుపునకు లోబడి సంపూర్ణ పరిచర్యకొరకు ప్రవేశించాను. మన దేవుడు ఉత్తముడు! ఆయన క్రమశిక్షణగలవాడు!! ఆయనను బలముగా హత్తుకొనుము!! మీరు సఫలతను పొందుకొందురు!!! నేడు ఆయన మిమ్ములను ఎంతో జాగ్రత్తగా చూస్తు ఉన్నాడు.

నీవు వానిని పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచియున్నాడు. యెషయా 26 : 3. ***

7వ పేజి తరువాయి భాగము.

మూర్ఖులు సిద్ధపడని జీవితము ద్వార వెళ్లి తప్పించుకొనలేని మరణమును పొందుకొందురు.

తల్లియైన మరియ వద్ద శిశువైన యేసును చూచిన జ్ఞానులు సాగిలపడి పూజించిరి.

వారు ఇంటిలోనికి వచ్చి తల్లియైన మరియను ఆ శిశువును చూచి, సాగిలపడి, ఆయనను పూజించి, తమ పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణిని బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి మత్తయి 2 : 11.

వారు మరియకు సాగిలపడి పూజించలేదు అన్న విషయమును గమనించవలసియున్నది. ఆమె ఆ ఇంటిలో అక్కడనే ఉన్నది. వారు యేసుకు సాగిలపడి ఆయనను పూజించారు. తరువాత వారు వారి పెట్టెలు విప్పి బంగారమును సాంబ్రాణిని బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి. ఈ మూడింటిలో ప్రతి ఒక్కటి యేసు మన కొరకు తన జీవితము మరియు మరణము మరియు పునరుత్థానము ద్వార ఏమి చేయబోవుచున్నాడో అవి తెలియజేస్తున్నాయి. స్వప్నమందు దేవుని చేత బోధింపబడినవారై వారు మరియొక మార్గమున తమ దేశమునకు తిరిగి వెళ్లిరి. మీరు ఏ సమయములోనైన యేసుతో కూడ ఉన్నట్లయితే ఆయన మీ దిశను మార్చువాడైయున్నాడు. మీరు నడచు మార్గమును ఆయన మార్చివేయును. మీరు చేసే పనిని ఆయన మార్చివేయును. దేవుడు మన జీవితములలోనికి వచ్చి మార్చని ఆయన కాదు ఆయన లాగా మరొకరు ఎవరును లేరు. మీ జీవితములో దేవుడు ఉన్నాడని ఆలోచిస్తు మీరు మార్పు చెందని వారైతే మీరు ఆయనను కాకుండ మరొకరిని కలిగియున్నారు. ఏలయనగా ఆయన మహొన్నతుడు, మీ దిశను మార్చకుండ ఆయన మీ జీవితములోనికి రాడు.

జ్ఞానులు యేసు దగ్గరకు రావడానికి వారు ఎంతో ప్రయాసపడ్డారు. అయితే ఎప్పుడైతే వారు ఆయనను చూశారో, ఆయనను అరాధించారు. మరియు ఇక్కడ నాలుగవ పాఠము ఉన్నది, మీరు ఆశీర్వదించబడాలంటే, మీ జీవితము ఆశీర్వదించబడాలని మీరు కోరుకున్నట్లయితే, మీరు జ్ఞానులవలె ఉండాలి మీ సమయమును మరియు మీ కానుకలను యేసునకు సమర్పించుము. వారు యేసునకు బహుమతులను తీసుకొని వచ్చారు. మీ జీవితములో మీరు కలిగియున్న ప్రతిదానిని దేవుని ద్వార పొందినదే. దేవుడు ఇవ్వకుండ మీరు దేనిని పొందుకోలేదు. ఆయన మీకు ఇచ్చినదానిలో కొంత మీరు ఆయనకు తిరిగి ఇచ్చుచున్నారు మనము ఆయన చేతులకు ఇచ్చినప్పుడు ఆయన దానిని ఆశీర్వదించి తిరిగి మీకు ఇస్తాడు. సజీవ యాగముగా మిమ్మును మీరు దేవునికి సమర్పించుకొనుడి ఆయన సేవకొరకు మిమ్ములను మీరు సమర్పించుకొని ఆయనను సంతోషపెట్టుము. కాబట్టి సహొదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. రోమా 12:1. కాబట్టి మన సమయమును మరియు మన జీవితమును మరియు మన కానుకలను యేసునకు సమర్పించుదాము.

మరియు మీ అవయములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతులలోనుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి, మీ అవయములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి. రోమా 6:13. దీనికన్న జ్ఞానమైనది ఏమియు లేదు. తాత్కాలికమైనదానిని ఆయనకు ఇవ్వకుము అయితే శాశ్వతమైనది ఆయనకు ఇవ్వుము. ఆయన ఉద్దేశములకొరకై ఉపయోగించుట కొరకు ఆయన చేతులలోనికి మిమ్ములను మీరు అప్పగించుకొనుడి.

## యేసునకు మీరు ఏమి ఇవ్వబోవుచున్నారు?

మీరు అధిక సమయమును మరియు ఆలోచనను మరియు ధనమును ఈ కాలములో ఇతర ప్రజలకు ఇవ్వడానికి బహుమతులు కొనబోవుచున్నారు. క్రిస్టమస్‌కు ప్రభువైన యేసుక్రీస్తుకు మీరు ఏమి ఇవ్వబోవుచున్నారు? ప్రతి ఒక్కరు ఒకరికొకరు బహుమతులు అందించుకొనుచు పుట్టినరోజు జరుపుకొనుచున్న బాలుడికి బహుమతులు ఇవ్వకపోవు విందును మనము ఊహించలేము. క్రిస్టమస్ సమయమున ఈ సంవత్సరము మీరు యేసునకు ఇచ్చు ఉత్తమమైన బహుమతి ఏమనగా మిమ్ములను మీరు సంపూర్ణముగా ఆయనకు సమర్పించుకొనుట. మీరు ఆయనకు ఇచ్చు ఉత్తమమైనది ఏదనగా మీ సంపూర్ణ ప్రేమ మరియు మీ నమ్మకము మరియు మీ శ్రద్ధ. ఆయన మీరు ఇచ్చే ఏ కానుకలనైన అంగీకరిస్తాడు.

జ్ఞానులు క్రిస్టమస్ బహుమతులు ఇచ్చు సాంప్రదాయమును ప్రారంభించారు. వారు యేసునకు బహుమతులు తీసుకొనివచ్చారు మరియు ప్రస్తుతము మనము ఒకరికొకరము బహుమతులను అందజేసుకుంటాము. అయితే బహుమతులు ఇచ్చుట అనేది దేవుని నుండే ప్రారంభమైనది ఏలయనగా దేవుడు లోకమును ఎంతో ప్రేమించి కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. దేవుడే మొదటి క్రిస్టమస్ బహుమతిని ఇచ్చాడు.

ప్రస్తుతము ఈ నాలుగు విషయాలు అనగా, యోసేపు దేవుని ప్రణాళికతో సహకరించాడు మరియు గొఱ్ఱెలకాపరులు ఉత్సవమును జరుపుకున్నారు మరియు మరియ తన హృదయములో తలపోసికొనినది మరియు జ్ఞానులు వారి బహుమతులను యేసునకు సమర్పించారు. స్నేహితులారా, మీరేమి చేయాలో నిర్ణయించు కొనుము మరియు దేవుని చేత ఆశీర్వదించబడి ఇతరులకు ఆశీర్వాదముగా ఉండము!

************

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
**E.mail : sam@echoofhiscall.org**

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/21-23**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"**
on 6th DECEMBER, 2022
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by him at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**